**పత్రికాప్రకటన** **కాకినాడ, జనవరి 21 , 2020.**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారిని అభివృద్ధి చేయడానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని వాటిలో మధ్యాహ్న భోజన పథకం ఒకటని, దీనిని నేటి నుండి నూతన మెనుతో ప్రవేశపెట్టడం జరిగిందని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

మంగళవారంనాడు కాకినాడరూరల్ మండలం ఇంద్రపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో కలక్టరు మురళీధర్ రెడ్డి మధ్యాహ్న భోజన పదకంను ప్రారంభించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. ఈ సందర్భంగా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం క్రొత్త మెనూను పరిశీలించడంతో పాటు వండిన వంటలను రుచి చూడడం జరిగిందన్నారు. రోజూఒకే వంటకం వండి వడ్డించడం వలన విద్యార్థులకు ఇష్టముండదని, రోజుకొకరకమైన మెనూ అయితే ఇష్టంగా తింటారని ఇందుకు ప్రభుత్వం సోమవారం నుండి శనివారం వరకు షెడ్యూలు ఇచ్చిందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నాణ్యమైన ఆహార పదార్థాలు ఇదే విధంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులను మెనూ వివరాలు కలక్టరు అడిగి తెల్సుకున్నారు. గతంలో మెనూకి ఇప్పటి మెనుకు మార్పును ఆయన అడిగి తెల్సుకున్నారు. వేరుశనగ అచ్చులు తినడం వలన ఐరన్ పెరిగి హిమోగ్లోబిన్ పెరిగి రక్తహీనత తగ్గిస్తుందని అలాగే పప్పు, ఆకుకూర లు, గ్రుడ్లు మెనులో చేర్చడం జరిగిందని కలక్టరు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం లో సోమవారం అన్నం, పప్పుచారు, ఎగ్ కర్రి, చిక్కి, మంగళవారంనాడు పులిహోర, టమాటా పప్పు, ఉడికించిన గ్రుడ్డు, అలాగే బుధవారం కూరగాయలతో అన్నం, ఆలూకుర్మా, ఉడికించిన గ్రుడ్లు,చిక్కి, గురువారం కిచిడి, పెరపప్పు అన్నం, ఆకుకూర పప్పు, టమాటా చట్నీ, ఉడికించిన గ్రుడ్డు, శుక్రవారం అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన గ్రుడ్డు, చిక్కి, శనివారం అన్నం, సాంబారు, స్వీట్ పొంగలి పెడతారని కలక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఇఓ ఎస్.అబ్రహం, యంఇఓ గణేష్ బాబు, హెడ్ మాస్టర్ వి.నాగేశ్వరి, సి.ఆర్.పి.డి.జే. డానియల్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )